ఎగరాలి... ఎగరాలి 99 ఏళ్ళ సీపీఐ జెండా

విశాలాంధ్ర-హిరమండలం: సిపిఐ పార్టీ 99 సంవత్సరాలు నిండి 100ఏళ్ళలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంలో సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని అవిలింగి గ్రామ పంచాయతీలోని భూమికగూడ గిరిజన గ్రామంలో సిపిఐ పార్టీ కార్యకర్తలుతో జిల్లా సహాయకార్యదర్శి లండవెంకట్రావు, జిల్లా కార్యవర్గసభ్యులు చాపర వెంకటరమణ. సిపిఐ మండలకార్యదర్శి మేకల తులసి లు సిపిఐ జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్‌లు మాట్లాడుతూ కార్మికులు కర్షకులు బడుగు బలహీన వర్గాల ప్రజలకు కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ఎన్నో సేవలు అందించారాని భూస్వాముల చేతుల్లో కీలు బొమ్మలుగా ఉన్న ఏందరో పేదలకు చైతన్యతో దున్నేవాడిదే భూమి అని నినాదంతెచ్చి పేదలమన్ననలు పొందిన సిపిఐ పార్టీ అని కొనియాడారు.

అంగన్వాడీల హామీలు పరిష్కరించాలి

మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట : 2019వ సంవత్సరం ఎన్నికల ముందు అంగన్వాడీ లకు ఇచ్చిన హామీలను జగన్ పరిష్క రించాలని మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీలకు మద్దతుగా సంఘీభావం తెలిపారు.గత నాలుగేళ్ళగా అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ కంటే ఎక్కువ జీతాలిస్తామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత పోలీసులతో అంగన్వాడీ లను చితకబాదారని అన్నారు. టిడిపి ప్రభుత్వ హాయాంలో అంగన్వాడీలకు జీతాలు పెంచామని, ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం స్పందించి, అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లు అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, శిమ్మ చంద్రశేఖర్, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, వూణ్ణ వేంకటేశ్వరరావు, కోరాడ రామచంద్రరావు, జామి వెంకటరావు, భైరి భాస్కరరావు, పీస కృష్ణ, గురుగుబిల్లి ఝాన్సీ, కూన రమేష్, రామలక్ష్మి, సిఐటియు నాయకులు, ఆర్.సురేష్‌బాబు, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

గార: మండల కేంద్రంలో కొల్లివలస ఐసిడిఎస్ కార్యాలయం దగ్గర అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. వీరికి సంఘీభావంగా సిపిఐ నాయకులు జి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి సమస్యలు పరిష్కారం చేయలేదని ఆయన అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు చాలా ఇబ్బందులు గురి చేశారని ఆయన అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా తగిన వేతన పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన కోర్కెలను తీర్చాలని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా మండల యూనియన్ నాయకులు కాంచన వాగ్దేవి, రుక్మిణి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వర క్షేత్రానికి వసతులు కల్పించండి

విశాలాంధ్ర-జలుమూరు: మండలంలోని శ్రీముఖలింగేశ్వర క్షేత్రానికి మౌలిక వసతులు కల్పించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆలయ ప్రధాన అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రి వసతి గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కనీస వసతులు లేనందున నేషనల్ మిషన్ ఆన్ పిలిగ్రిమేజ్ పథకం కింద ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

26న శ్రీముఖలింగేశ్వరుని హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలో సుప్రసిద్ధ దేవాలయంగా పేరొందిన శ్రీముఖలింగేశ్వరుని హుండీ లెక్కింపు ఈనెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో పి ప్రభాకర్ రావు తెలిపారు. ఉదయం 10 గంటలకు లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. దేవాదాయ శాఖ అధికారులు, పాలక మండల సభ్యులు తదితరుల ఆధ్వర్యంలో ఉందని, లెక్కింపు జరుగుతుందని తెలిపారు.

ఆనందోత్సాహాల నడుమ ధనుర్మాస వన సమారాధన

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కే కొత్తూరు గ్రామంలో చాత్తాద శ్రీవైష్ణవ సామాజిక వర్గానికి చెందిన ధనుర్మాస వన సమారాధన కార్యక్రమం చేపట్టారు. చాత్తాద శ్రీవైష్ణవ ఇచ్ఛాపురం నియోజకవర్గం అధ్యక్షులు ఎస్వి నారాయణస్వామి ఆధ్వర్యంలో సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చాత్తాద శ్రీవైష్ణవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ కే హరినారాయణ (రాంజీ) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన చాత్తాద శ్రీవైష్ణవ అధ్యక్షులు ఎస్వీ నారాయణస్వామి, జీవిత దంపతులకు సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బాలగోపాలం, ఎస్వీ కేశవరావు, ఎస్వీ శ్యాం, ఎస్వీ శ్రీనివాసరావు, ఎస్ వరప్రసాద్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-మందస : మండలం హరిపురం నరేష్ ఫంక్షన్ హాల్‌లో శ్రీపవన్ పుత్ర సేవ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలకు పలు మండలాలకు చెందిన 78 టీంలు పాల్గొన్నాయి. 78 టీంలకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి టాప్ టెన్ టీంలను ఫైనల్ రౌండ్‌కు తీసుకున్నారు. 10 టీమ్‌లు పోటీపడగా కాశీబుగ్గ ఉన్నత పాఠశాల ప్రథమ, బొరివంక ఉన్నత పాఠశాల ద్వితీయ, మందస ఉన్నత పాఠశాల తృతీయ, మిగిలిన స్థానాలు లోహరిబంద, కొత్తపల్లి, పొత్తంగి సిరిపురం, హరిపురం, పాఠశాలలు, గీతం టాలెంట్ స్కూల్ హరిపురం, కాశీబుగ్గ, కవిటి కైవసం చేసుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు..మొదటి పది స్థానాల్లో నిలిచిన టీమ్‌లకు నగదు ప్రోత్సాహంతో పాటు మెమంటోస్‌ను అందించామని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పలాస ఆర్‌డిఓ భరత్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకుంటారని, తల్లి తండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. పవనపుత్ర సేవా సంస్థ మంచి కార్యక్రమాలు చేస్తున్న వారికీ సహకారం ఎప్పుడు ఉంటుంద న్నారు. లెఫ్టినెంట్ కె.సంజీవరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, నేను నిరు పేద కుటుంబం నుండి వచ్చిన తాను ఈస్థాయిలో ఉండడానికి తన గురువులు ఎంతో సహాయ పడ్డారని అన్నారు, విద్యార్థులు ఏదైనా సాదించాలి అంటే పేదరికం అనేది అడ్డురాదు అని మనం క్రమశిక్షణతో లక్ష్యాల కోసం పనిచేస్తే విజయం సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.చిన్నంనాయుడు, మందస తహసీల్దార్ పాపారావు, విద్యాశాఖధికారి యం.భాస్కరరావు, మందస అగ్రికల్చర్ ఆఫీసర్ జి నాగరాజు, యం పాపారావు, వై.సోమేశ్వరరావు, గేదెల నరేష్, కొంచాడ సత్యవీర్, పొట్నూరి రాజు పవనపుత్ర సేవా సంస్థ సభ్యులు రుంకు తరేశ్వరరావు, బిల్లింగి ప్రకాశరావు, మజ్జి శంకర్,బిన్నాల శివ, పత్రి చిరంజీవి, కె.ధనుంజాయ్, అసపన్న బాలరాజు, మజ్జి శ్రీకాంత్, మజ్జి భాస్కరరావు, నక్క అనిల్, వినోద్, రత్నాల వినోద్, బొడ్డు తెజేశ్వరరావు, గున్న రమేష్, పవనపుత్ర వాలంటీర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గున్నారు.

సి.పి.యస్. అంతం - మన పంతం...

- ఏపీసీపీఎస్ఈఏ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-జలుమూరు : ఏపీసీపీఎస్ ఈఏ నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం జలుమూరు ప్రాథమిక పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు రామారావు ఆధ్వర్యంలో జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా పి. శ్రీనివాస్, గౌరవ సలహాదారుడిగా కె. జయబాబు, మండల శాఖ అధ్యక్షుడిగా పట్ట సంతోష్కుమార్, ప్రధాన కార్యదర్శిగా చంద్రభూషన్, మహిళా అధ్య క్షురాలిగా రమాదేవి, ఆర్థిక కార్యదర్శిగా సొంగల రామారావు, సహాధ్యక్షుడిగా చిన్నాల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కోతులదాడిలో గాయపడ్డ మహిళ

విశాలాంధ్ర-ఆమదాలవలస: కోతులు గుంపు దాడిలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని చీమ లవలస గ్రామానికి చెందిన బొడ్డేపల్లి అంజలి తమ కళ్ళం వద్ద పనులు చేస్తుండగా కోతులు గుంపు ఒక్కసారిగా వచ్చి మీద పడి గాయాలు చేశాయి. అది చూసిన స్థానికులు వెంటనే కేకలు వేయటంతో ఆ గుంపు అక్కడ నుండి చెదిరిపోయింది. గాయపడ్డ అంజలిని 108 సహాయం ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో పనులకు బయటకు వెళ్లాలంటే కోతులు బెడద ఎక్కువగా ఉందంటూ గ్రామస్తులు వాపోయారు. ఇటీవల అదే గ్రామానికి చెందిన పశువుల గడ్డి మోపుతో వస్తున్న హనుమంత సన్యాసిరావును కూడా కోతులు వెంబడించి గాయపరిశాయి. పలువురు కోతుల బారిన పడి పొలం పనులు కూడా చేయడం మానేస్తున్నారు. ఊరికి ఆనుకొని ఉన్న తోటల్లో కోతుల స్వైర విహారం ఎక్కువగా ఉంది. ఉదయం 10 గంటల సమయంలో గ్రామంలోకి చొరబడి ఇళ్లలో ఉన్న వస్తువులను చిందర వందర చేసి గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కూరగాయల పంట పొలాల్లో చొరబడి చేనును పాడు చేస్తున్నాయి అని గ్రామస్తులు వాపోతున్నారు. అటవీ శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ వాటిని నియంత్రించే చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని కోతుల ను నియంత్రించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

కుద్దిగాంలో బీజేపీ వికసిత భారత్

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రచారం

విశాలాంధ్ర-కొత్తూరు : కేంద్రంలో అధికారంలోనున్న ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వానగల బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రచారంలో భాగంగా ఆదివారం కొత్తూరు మండలం కుద్దిగాం గ్రామంలో వికసిత భారత్ ప్రచార రథం పర్యటించింది పాతపట్నం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి వలరౌతు ప్రసాద్ రావు అధ్వర్యంలో ప్రచారకర్తలు సంక్షేమ పథకాల వివరాలుగల కరపత్రాలను పంపిణీ చేశారు ఉచిత రేషన్ బియ్యం, పిఎం. గృహ నిర్మాణం, ఆరోగ్య పథకం, బ్యాంక్ రుణాలు, పిఎం.జి.ఎస్.వై నిధులతో పక్కా రహదారుల నిర్మాణం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి సమాచారాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ విధానాలను వికసిత భారత్ ప్రచార విభాగ ప్రతినిధి వలరౌతు ప్రసాద్ ప్రజలకు వివరించారు.

ప్రతిభా పరీక్షకు విశేష స్పందన

విశాలాంధ్ర-పలాస : ఉద్దానం విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పలాస మండలం రంగోయి హైస్కూల్లో జరిగిన ప్రతిభా పరీక్షకు విద్యార్థుల నుండి అపూర్వ స్పందన లభించింది. ఉద్దానం ప్రాంతంలో గల వివిధ హైస్కూల్‌కు చెందిన 325 మంది 10వ తరగతి విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షలో పాల్గొన్నారు. యువివి అధ్యక్షులు ఇస్సాకోటి జోగారావు అధ్యక్షతన జరిగిన విద్యా సదస్సులో రిటైర్డ్ గ్రూప్ వన్ అధికారి జుత్తు తాతారావు, వైద్యులు డాక్టర్ తెప్పల ఆనంద్, మానసిక వికాస నిపుణులు రాంబుడ్డి గణపతి, గ్రంథాలయ సంచాలకులు పుక్కల్ల చిరంజీవి తదితర వక్తలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతిభా పరీక్షలో వంకల చరిస్మా, వంకల సుస్మిత, సాలిన రాహుల్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. జె ఇందు, కే.ఆసిస్, అనురాధ, పవన్, సమీక్ష, హార్దిక, గుణశేఖర్లు ప్రోత్సాహక బహుమతుల్ని గెలుపొందారు. మొదటి పది స్థానాల్లో నిలిచిన విజేతలు అందరికి నగదు, ప్రశంసపత్రం, యువివి జ్ఞాపికను సభకు విచ్చేసిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడ్డు చిన్నారావు, కన్వీనర్ కుత్తుం ప్రకాష్ రావు, బత్తిని ఓంకార్, రెయ్యి కృష్ణారావు, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ మట్ట కగేశ్వరరావు, పోతనపల్లి గీతమ్మ, మండల విద్యాధికారి సత్యం మాస్టారు, ఎంపల్ల కామేశ్వరరావు, కుత్తుం సుధాకర్, తెప్పల వాసు, బద్రి కూర్మారావు, ఖగేశ్వరరావు ,పోతనపల్లి బాలరాజు, కుత్తుం వినోద్, పాలిన కృష్ణారావు , గోరకల లోకేశ్వరరావు, తామాడ మహేశ్వరరావు, బొమ్మాలి శివ, కుత్తుం ప్రసాద్ పాల్గొన్నారు.

తేదేపా బైక్ ర్యాలీ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 26న తలపెట్టిన భారీ బైక్ ర్యాలీ జయప్రదం చేయాలని, సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. ఆదివారం మేఘవరం పంచాయతీ, పాతమేఘవరంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 26న కోటబొమ్మాళి ఎన్టీఆర్ కార్యాలయం నుంచి సంతబొమ్మాళి, టెక్కలి మండలాలు మీదుగా నందిగామ మండలం బైక్ ర్యాలీ చేరుతుందని వారు తెలిపారు. నందిగామ మండలంలో వైకాపా పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి అదే రోజు భారీగా తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూచెట్టి కాంతారావు, మేఘవరం పంచాయితీ నాయుకులు పరపటి రాజశేఖర్ రెడ్డి, వంక సోమేశ్వరరావు, సిరిగిడి రాము, రామారావు, మండల ఐటిడిపి అధ్యక్షులు బెండి అరుణ్ కుమార్, మండల తెలుగుయువత అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్, తెదేపా నాయకులు లోపింటి రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం కేంద్రంలో గల మద్యం దుఖానంలో ఆదివారం రాత్రి అకస్మికంగా ఎక్సైజ్‌విజిలెన్సు అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. పలు రకాల బ్రాండులను నిసితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుఖానాలలో రికార్డులను పరిశీలించి నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్సు ఎస్ఐ బి. అప్పారావు మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో జరుగుతున్న మద్యం కల్తీ పరిణామాల నేపద్యంలో అన్ని ప్రభుత్వ దుఖానాలలో సాధారణ తనికీలు నిర్వహిస్తున్నామని , మొత్తం మీద జిల్లాలో కత్తీలుపై నిఘా పెంచామన్నారు. ఈ తనిఖీలలో ఆయనతో పాటు విజిలెన్సు సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయాల పాలయ్యారు. రాత్రి 1:45 గంటల సమయంలో భువనేశ్వర్ నుండి వైజాగ్ వెళ్తున్న శ్రీ కీర్తన సాయి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు పురుషోత్తం చెక్ పోస్ట్ వద్ద ముందు వెళ్తున్న కంటైనర్ లారీకి గుద్దడంతో ప్రమాదం జరిగింది. డ్రైవరు స్పీడ్‌గా నడపడంతో కంటైనర్ లారీని ఢీకొట్టగా కంటైనర్ వెళ్ళి చెక్‌పాయింట్‌ను ఢీకొంది. దాంతో చెక్‌పాయింట్ ధ్వంసం అవ్వడంతో పాటు బస్సు మొగల కిరణ్, బస్సులో క్లీనర్ గా పనిచేస్తున్న బీహార్‌కు చెందిన గిరేంద్ర కుమార్ సాహూ, వైజాగ్‌కు చెందిన మద్దిల వాసులు గాయాల పాలయ్యారు. వారి గాయాల తీవ్రత దృష్ట్యా వారిని విశాఖపట్టణం కె.జి.హెచ్‌కు తరలించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ హెచ్.సి జగదీశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఎస్సైగా ఎంపికైన సారవకోట యువకుడు

విశాలాంధ్ర -సారవకోట/ జలుమూరు: మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బైరి విజయ్‌కుమార్ ఎస్సైగా ఎంపికయ్యారు. తండ్రి షణ్ముఖరావు వ్యవసాయ కూలీ కాగా తల్లి గృహిణి. ఇటీవల విడుదలైన ఎస్సై ఫలితాలలో విజయం సాధించాడు. ఎస్సైగా ఎంపిక కావాలని పట్టుదలతో చదివి ఎస్సైగా ఉద్యోగం సాధించారని తండ్రి తెలిపారు. గ్రామస్తులు, విద్యార్థులు విజయ్ కుమార్కు అభినందనలు తెలిపారు.

జిల్లా క్రికెట్ సంఘం స్పెషల్ జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జిల్లా క్రికెట్ సంఘం క్రియాశీలకంగా పనిచేస్తున్న క్రమంలో నిర్వహించిన స్మారక ట్రోఫీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభను కనబరిచడంతో వారిని ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించినట్లు జిల్లా అధ్యక్షుడు పుల్లెల శాస్త్రి తెలిపారు. విజేతలను సత్కరించడం వలన మరికొందరు యువతకు స్ఫూర్తిగా ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే మహిళా విభాగంలోశ్రావ్య, నవ్య కౌముదినిలకు కూడా జ్ఞాపికను అందజేసి ప్రోత్సహించారు. పురుష విభాగంలో శ్రీనివాస్, సుశాల్, సూర్యకిరణ్, ప్రణీత్, విజయ్‌లను కూడా జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ రోజు జరిగిన జనరల్ బాడీ సమావేశంలో క్రికెట్ అభివృద్ధికి సంబంధించి పలు నిర్ణయాలను తీసుకున్నట్లు ఇలియాజ్ మహ్మద్ తెలిపారు. తమ సంఘానికి స్వంతంగా క్రికెట్‌మైదానం ఉండాలన్న ఆలోచనతో పెద్ద పాడు సమీపంలో గల ఎన్ ఎచ్ 5 సమీపాన స్థలాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. తమకు రెవిన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు ఎంతగానోసహకరిస్తున్నట్లు వారికి ధన్యవాదములు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానాన్ని క్రికెట్ మైదానం కోసం తీసుకున్నట్లు, అందుకు సంబందించి ఎంఓ యూ అయిందని తెలిపారు. అలాగే కళింగ పట్నంలో ఓ మైదానాన్ని, టెక్కలి ఐటమ్ కళాశాల ప్రాంగణంలోని మైదానాన్ని క్రికెట్ ప్రాక్టీస్ కోసం తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నుంచి నిధులు రానున్నాయని, మరింతగా అభివృద్ధి కార్యక్రమాలును చేసిన జిల్లా నుంచి అత్యదిక క్రీడాకారులను తయారు చేసి జాతీయ స్థాయిలో నిలిచేలా తమ సంఘం తరుపున కృషి చేస్తామని చెప్పారు. ముఖ్య అతిదిగా విచ్చేసిన ఆర్ట్స్ కళాశాలప్రిన్సిపాల్ సురేఖను సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు అలింఖాన్, లాల్ బహుదూర్‌టీ కౌన్సెలర్ డాక్టర్ ఎస్ రవికుమార్., కోశాదికారి శైలానీ, హాసన్ రాజ్, రంజీ మాజీ క్రికెట్ ప్లేయర్ రవిచలం, నూతన సభ్యులు పవన్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని జడ్పీటీసీ పరామర్శ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం నౌపడ పంచాయతీ నౌపడ-1 ఎంపిటిసి లోపింటి రాములు కుమారుడు, లోపింటి శేషురెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో, వారి కుటుంబ సభ్యులను సంతబొమ్మాళి మండలం జడ్పిటిసి సభ్యులు పాల వసంతరెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని మృతిని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే మృతిని ఆత్మకు శాంతి కలగాలని ఆయన కోరారు. అలాగే సంతబొమ్మాళి మండలం పీఏసియస్ డైరెక్టర్ మార్పు నాగభూషణరావు మాతృ మూర్తి సావిత్రమ్మ మృతి చెందటంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జడ్పిటిసితో పాటు నౌపడ-2 ఎంపీటీసీ బచ్చల సుధాకర్ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

వైకాపా నేతలను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం ఆకాశలక్కవరం గ్రామానికి చెందిన ఏఎంసీ చైర్మన్ పుణ్యవతి ఆదివారం వైకాపా నాయకులను కలిసి ఆశీర్వాదం తీసుకున్నట్లు తెలిపారు. ఈనెల 23న మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పుణ్యవతి ముందుగా కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి కలిసి పదవి లభించడం పట్ల అభినందనలు తెలిపినట్లు ఎం సి చైర్మన్ తెలిపారు. అలాగే కృపారాణి కి సన్మానించారు. అలాగే టెక్కలి నియోజకవర్గం వైకాపా పార్టీ ఇంచార్జ్ దువ్వాడ వాణిని కలిసి పూలమాలలో సాలువులతో సన్మానం చేశారు. అనంతరం రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్ ను కలిసి సన్మానం చేశారు. అలాగే సంతబొమ్మాళి మండలం మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, మర్రిపాడు సర్పంచ్ ప్రతినిధి అట్టాడ రాంప్రసాద్ ను కలిసి సన్మానం చేశారు. అలాగే నౌపడ పంచాయతీ సర్పంచ్ పిలక బ్రుందాదేవి, సంతబొమ్మాళి మండలం పిఏసిఎస్ డైరెక్టర్ పిలక రవికుమార్ రెడ్డిని కలిసి సన్మానం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు ఆకాశలఖవరం ఎంపీటీసీ సిగ్గు రామిరెడ్డి, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు, ములపేట పంచాయితీ సర్పంచ్ జీరు బాబూరావు, నరసాపురం పంచాయతీ సర్పంచ్ దుక్కభూషణ్ రెడ్డి, తోటాడ సర్పంచ్ యార్ణాగుల రాజు, నౌపడ సర్పంచ్ పిలక బృందారవి కుమార్ రెడ్డిలు ఉన్నారు.

నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థికి శ్రీ చింతామణి అమ్మవారి ట్రస్ట్ హైదరాబాద్ ద్వారా ఇందిరా దేవి, చింతామణి కుమార్ సహాయ సహకారంతో శ్రీ చింతామణి అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు ఆదివారం కవిటి చింతామణి ఆలయం వద్ద పోల్లాయి జస్వంత్ అనే నిరుపేద విద్యార్థికి ఏభై వేల రూపాయలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సమక్షంలో జస్వంత్ తల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, అరంగి మదు, బి వెంకటేశ్వరరావు, పి లక్ష్మణ మూర్తి, ఆరంగి రాజు, బావన రవి, జన్ని లోకనాదం, బాలక శ్రీను, బి.బాల భాస్కర్, సింహచలం, పోల్లయి ఆనంద్, పొల్లయి ఉమాపతి, పోళ్ళయి అప్పారావు, పందిరి దశరథ, దడ్డ ధర్మ, తెలుకుల గబ్బర్, రమిసెట్టి కృష్ణ, ట్రస్ట్ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బెస్ట్ శాఖగా కన్స్యూమర్ ఆర్గనైజేషన్

విశాలాంధ్ర-ఆమదాలవలస : కన్స్యూమర్ ఆర్గనైజేషన్ శాఖను బెస్ట్ ఆర్గనైజింగ్ శాఖగా గుర్తించి జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆమదాలవల శాఖకు పురస్కారం అందించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వం నిర్వహించిన సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ఆమదాలవలస ఫెడరేషన్ ఆఫ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ శాఖను బెస్ట్ ఆర్గనైజేషన్ గా గుర్తించారు. సేవలను గుర్తించి ఆ శాఖ ప్రెసిడెంట్ టీ ధనుంజయ రావు కు మెమెంటో మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లా వినియోగ దారుల కోర్టు కమిషన్ మరియు చైర్మన్ ఆర్ చిరంజీవి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ చైర్మన్ బగాది రామ్మోహన్ రావు, జిల్లా సివిల్ సప్లై అధికారి తదితరులు పాల్గొన్నారు.

బి.సిల పక్షపాతి జగన్మోహన్‌రెడ్డి

కళింగ వైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, సూరిబాబు

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బి.సిల పక్షపాతి అని కళింగ వైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, అంధవరపు సూరిబాబు అన్నారు. ఆదివారం స్థానిక కళ్యాణమండపంలో కళింగ వైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్ల సమావేశం ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ హాజరయ్యి, చైర్మన్‌కు, డైరక్టర్లకు అభినందనలు తెలియచేశారు. అనంతరం రాష్ట్ర చైర్మన్, అంధవరపు సూరిబాబు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 56వెనుకబడిన కులాలకు చెందిన వ్యక్తులను కార్పొరేషన్లకు చైర్మన్లు చేసి, 607మందికి డైరక్టర్లగా పదవులిచ్చారన్నారు. ఇక కళింగ కోమట్ల కార్పొరేషన్ విషయానికొస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాకిచ్చిన గౌరవవేతనాన్ని మా కులంలో పేదవర్గాలకు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో బిసిగా వున్న మా కులాన్ని కేంద్రంలో ఓబిసి ఇవ్వాలని బి.సి కమిటీకి సిఎం, జగన్మోహన్‌రెడ్డి రికమెండ్ చేశారన్నారు. అంతేకాక తిరుమలలో మా కులానికి సంబంధంచి సత్రం ఇవ్వమని సిఎంకు విజ్ఞప్తి చేస్తే, తిరుపతిలో స్థలం కేటాయిస్తామని తెలిపారన్నారు. రాష్ట్రంలో 3.50లక్షల మంది వున్న మా జనాభాకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే, అరకు నుండి టెక్కలి వరకూ కార్పొరేషన్ డైరక్టర్లను ఏర్పాటు చేసుకొని, మూడు నెలలకు ఒకసారి ఈ పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. మా కులంలో పేదలకు శత శాతం ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా వుంటామని, పార్టీ విజయానికి మా కళింగ కోమట్ల సభ్యులందరూ అహర్నిశలు కృషి చేస్తామని సూరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరక్టర్లు, పొట్నూరు సాయిప్రసాద్, దేవురశెట్టి కుసుమకుమారి, సకలాభక్తుల ప్రసాదరావు, వారణాశి మనికేశవరావు, కొత్తకోట సురేష్‌కుమార్, ప్రమీల ఆదినారాయణ, టంకాల పావని బాలగంగాధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

జనరంజకంగా జగన్మోహన్‌రెడ్డి పాలన

- ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న ఘనత జగనన్నదే
- జనవరి కానుకగా అవ్వాతాతలకు రూ3వేల పెన్షన్
- దశాబ్దాల ఉద్దానం సమస్యను పరిష్కరించిన సీఎం
- టీడీపీ, జనసేన పొత్తులతో వచ్చినా విజయం వైసీపీదే
- మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ల సంజీవరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేలా విప్లవాత్మక మార్పులతో నాలుగన్నారేళ్లుగా సుపరిపాలన అందిస్తూగత ప్రభుత్వాలకు భిన్నంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నిలబెట్టుకుని ప్రజల హృదయాలలో సముచిత స్థానం సంపాదించుకున్నారని కోటబొమ్మాళి మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకర్లుతో మాట్లాడారు. ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు వాగ్దానాలు చేయడం, గెలిచిన తరువాత మరచిపోవడం సర్వసాధారణమని అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఏకైక సీఎం జగనన్న ఒక్కడే అన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించడం ద్వారా ప్రజల్లో జగనన్న ప్రజాభిమానం పొందారన్నారు. నవ రత్నాల ద్వారా పేద, మధ్య తరగతి వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేలా వైఎస్ఆర్ హెల్త్ సెంటర్లు, సచివాలయాలు, ఆర్ బికేలను ఏర్పాటు చేశారన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లోని ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఎన్నికల మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా న్యూఇర్ కానుకగా జనవరి నుంచి సామాజిక పెన్షన్లను రూ 2,750 నుంచి రూ3వేలకు పెంచారన్నారు. పెన్షన్ల పెంపుతో అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ25 లక్షలకు పెంచారన్నారు. ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా రూ 25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభిస్తుందన్న భరోసాను సీఎం జగన్న కల్పించారన్నారు. దశాబ్దాల ఉద్దానం సమస్యకు సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిష్కారం చూపారన్నారు. ఉద్దానం ప్రజల కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని చెప్పిన మాటను నేడు నిజం చేసి చూపేలా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కిడ్నీ రీసెర్చి సెంటర్ను ఏర్పాటు చేశారన్నారు. 2024 ఎన్నికల్లో 175 స్థానాలకు 175స్థానాల్లో వైసీపీ విజయఢంకా మోగించనున్నట్లు తెలియజేశారు. నిరంతరం ప్రజలకోసం పరితపిస్తున్న జగనన్న ప్రభుత్వంపై టీడీపీ, జనసేనపార్టీలు బురదజల్లడాన్ని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారనన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా టీడీపీ, జనసేన ఎన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకుని వచ్చిన అంతిమ విజయం వైసీపీదేనన్నారు. రాష్ట్రప్రజలంతా సీఎం జగన్మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

చెత్తసామానుల దుకాణంతో గ్రామస్థులు ఆందోళన

- జనావాసాల మధ్యనే దుఖానం... - చీకటి పడితే విషసర్పాల సంచారం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: స్థానిక కోమటివీధిలో గత కొనేళ్లుగా అదే వీధికి చెందిన నాగేశ్వరరావు అనే వ్యక్తి చెత్తసామానుల దుకానం నడుపుతున్నాడు. అయితే అన్ని రకాల వ్యర్థ సామాగ్రి కుప్పలుతెప్పలుగా ఇళ్లమధ్యలో వేయటంవల్ల స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుంది. వీటివలన చీకటి పడితే విషసర్పాలు సంచరించటం వల్ల ఎప్పుడు ఏ ప్రమాధంలో సంభవిస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి పాత సామానులు కొనుగోలు చేసి తీసుకురావడంతో పాడువడ్డ సామానులనుంచి విషసర్పాలు బయటకు వస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. పాడుపడిన, నిల్వ ఉన్న పుస్తకాలు, అట్టలు, ప్లాస్టిక్ వస్తువులు వానలకు తడిచి దుర్గంధపు వాసన వస్తందని దీనిపై అధికారులు స్పందించి ఈ దుకానం గ్రామానికి దూరంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

వినియోగదారుల సేవలకు మెమోంటో అందజేత

విశాలాంధ్ర-హిరమండలం : జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు మరియు జిల్లా వినియోగదారుల సంఘల సమాఖ్య అధ్యక్షులు జిల్లా సివిల్ సప్లై అధికారి చేతులమీదుగా హిరమండలం వినియోగదారుల సంఘ అధ్యక్షులు అందవరపు వెంకట సురేష్‌కు ఆదివారం శ్రీకాకుళంలో మెమెంటోను అందజేశారు. వినియోగదారుల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండలంలో వినియోగదారుడా మేల్కొ మోసాలకు గురికాకుండా అనే చైతన్య కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించినందుకు గాను గుర్తించి ఎవి సురేష్ కు ఈ మెమోంట్ ను అందజేశారని ఈ సందర్భంగా అందరికి కృతజ్ఞతలు సురేష్ తెలియ జేశారు. వస్తువులు ఆన్లైన్ లో వినియోగదారులు కొనేటప్పుడు చాలా జాగ్రత్త లు పాటించాలని మార్కెట్‌లో కళ్ళు ముందు కొనే వస్తువులు కొనేటప్పుడు వస్తువు ఎదురుగా ఉంటుంది కాబట్టి అన్నిరకాలుగా చూసుకోవచ్చుగాని ఆన్లైన్‌లో ఎక్కువ మోసాలు జరుగుతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వినియోగదారులు అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

కాళింగుల ఐక్యతను చాటుతూ పూర్వ వైభవానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జిల్లాలోని కాళింగుల ఐక్యతను చాటుతూ పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రతీఒక్క సభ్యుడూ కృషి చేయాలని ముఖ్య వక్తలు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం నగరంలోని స్థానిక శాంతినగర్‌లోగల కళింగ భవన్ ప్రాంగణంలో వన భోజన మహోత్సవాన్ని సంఘం అధ్యక్షుడు డా. పొట్నూరు సూర్యం నేతృత్వంలో సభ్యులంతా ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, మజ్జి తులసీదాస్ కుమారుడు త్రినాథ్ బాబు, హేంబాబు తదితరులు మాట్లాడారు. ముఖ్యంగా కాళింగులు ఐక్యత చాటాల్సిన సమయం వచ్చిందన్నారు. కాళింగులు కన్నా తక్కువ జనాభా గల కొన్ని సామాజిక వర్గాలు వారు రాజకీయంగా రాణించడం వలన రాజ్యాధికారం చలాయిస్తున్నారని తెలిపారు. అన్ని సామాజికవర్గాలతో కలుస్తూ మన సత్తాను తెలియజేయా లని చెప్పారు. డాక్టర్ సూర్యం మాట్లాడుతూ కాళింగుల్లో ఐక్యత ఇంకా పెరగాలని పిలుపు నిచ్చారు. ఏలాంటి సమస్య ఉన్నా తాను అండగా ఉంటానని తెలిపారు. కాళింగ భవన్ రూపు రేఖలును సభ్యుల సహకారంతో మార్చుకున్నామని, ఎన్నో ఉపయోగకరమైన కార్యక్రమాలకు కళింగ భవన్ చిరునామాగా నిలిచిందన్నారు. తాను అధ్యక్షుడు అయ్యాక ఎన్నో సమస్యలపై స్పందించి పరిష్కరించామని, ఇతరులు సమస్యలను కూడా పరిష్కరించినట్లు చెప్పారు. తనను అణగదొక్కాలని చూస్తే వారే దెబ్బతింటారని, తాను ఏలాగైనా ఎదుగుతూ

మంచి పంచుతానని చెప్పారు. కార్యక్రమం చివరలలో డైరీని వారంతా కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళింగ సామాజిక వర్గ ప్రతినిధులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షులుగా కర్నేని రమణ

విశాలాంధ్ర-కొత్తూరు : వైఎస్సార్ కాంగ్రెస్ యువజన విభాగం కొత్తూరు మండల కమిటీ అధ్యక్షులుగా కర్నేని రమణను ఆపార్టీ నియమించింది. స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి సిఫార్స మేరకు పాతపట్నం నియోజికవర్గంలో గల ఐదు మండలాల్లో ఈ నియామకాలు జరిగాయి. పార్టీ కార్యక్రమాల్లో కర్నేని చురుకుగా పాల్గొనడంవల్ల స్థానిక ఆ పార్టీ పెద్దలు సూచన మేరకు అయాన్ని ఎమ్మెల్యే శాంతి ప్రతిపాదించారు కాగా మండల కేంద్రం కొత్తూరుకు చెందిన కర్నేని నియామకం పట్ల ఆ పార్టీకి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

క్రైస్తవ సోదరులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : క్రిస్మస్ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు అందరికీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిఆదివారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన రోజును ప్రపంచమంతా క్రిస్మస్‌గా జరుపుకుంటున్నామని ఆమె అన్నారు. క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మనిషిని నిరంతరం సన్మార్గంలో నడిపించే దైవికమైన ఒక భావన అని అన్నారు.దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం - త్యాగాలకు జీసస్ తన జీవితం ద్వారా బాటలు వేశారని ఎమ్మెల్యే శాంతి చెప్పారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం కలిగి ఉండాలన్నారు.

ప్రభుత్వం అంగన్‌వాడీలపై ద్వంధ్వవైఖరి విడనాడాలి : సీఐటీయు నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల వ్యవహరిస్తున్న ద్వంద్వ వైఖరి విడనాడి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.కళ్యాణి డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంపై ఆదివారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నగరంలో ప్రవహిస్తున్న నాగావళి నదిలో జల దీక్ష చేస్తూ అంగన్వాడీలు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సెంటర్ల తాళాలు పగలకొట్టమని సచివాలయ ఉద్యోగుల చేత పనిచేయిస్తూ మరో వైపు సమస్యల పరిష్కారానికి సానుకూలం ఉన్నామని ప్రకటించడం ద్వంద్వ వైఖరి కాదా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసిపి సోషల్ మీడియా ద్వారా, పత్రికల ద్వారా ఐసీడీయస్ మంత్రి ఉష(శ్రీచరణ్, బొత్స సత్యనారాయణలు అంగన్వాడీలను ముందు విధులకు హాజరుకండి 3నెలల్లో సమస్యలను పరిష్కారం చేస్తామంటూనే మరోవైపు వాలంటీర్ల కు, సచివాలయ ఉద్యోగులతో ఐసీడీయస్ విధుల నిర్వహణ అప్పగించాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. నిత్యం కష్టపడే అంగన్వాడీలకు వేతనాలు పెంచడానికి, గ్రాట్యూటీ చెల్లించడానికి డబ్బులుండవా అని ప్రశ్నించారు. అంగన్వాడీలకు కనీస వేతనాలను, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించి సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అంగన్వాడీల ముఖ్యమైన డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.రాజేశ్వరి, కే.ప్రమీలాదేవి, ఈ.అప్పలనరసమ్మ, కృష్ణభారతి, సుశీల, నాగపద్మ, మల్లేశ్వరి, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీముఖలింగేశ్వరస్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలో కొలువై ఉన్న శ్రీముఖలింగేశ్వరస్వామి గ్రామోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపి ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి, మహారాజావారి పేరున అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను ఊరేగించారు. దేవాదాయశాఖ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

కుల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి

సీతమ్మధార శిష్టకరణ సంఘ కోశాధికారి, చౌదరి రమేష్

విశాలాంధ్ర-నరసన్నపేట : కులం అభివృద్ధికి అంకిత భావంతో ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సీతమ్మధార శిష్టకరణ సంఘం కోశాధికారి, చౌదరి రమేష్ అన్నారు. ఆదివారం పట్టణంలో శిష్టకరణ సంఘం ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతూ విశాఖపట్నంలోని సీతమ్మధార శిష్టకరణ సంఘం అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. అలాగే నరసన్నపేటలోని శిష్టకరణ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర శిష్టకరణ డైరక్టర్, సదాశివుని కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సేవలందిస్తూ, అందరి ప్రశంసలు అందుకుంటుందని తెలిపారు. ఈ సంధర్భంగా రమేష్‌కు నరసన్నపేట సంఘం తరపున సదాశివుని కృష్ణ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్, రఘుపాత్రుని శ్రీధర్, రిటైర్డ్ మెజిస్ట్రేట్, సదాశివుని ప్రభాకరరావు, శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి, అంపలాం వసంతకుమార్, ప్రతినిధులు, చౌదరి రవి, బలివాడ రాము, డబ్బీరు రవి, సదాశివుని సింహాచలం, రఘుపాత్రుని చంటి, యు.ప్రభాకరరావు, డబ్బీరు వెంకటరమణ, ఆర్.శ్రీనివాసరావు, ఉరిటి జగన్నాధరావు, వెంకుమహంతి మధు, యు.రమణబాబు, కొర్లాం మురళీ తదితరులు పాల్గొన్నారు.

పోర్టు వాహనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం మూలపేట ఫోర్టు నిర్మాణంకు సంబందించిన భారీ వాహనాలతో కోటబొమ్మాళి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇసుక, మెటల్, రాళు లోడులతో కానీసం జనావాసాలతో అధిక లోడులతో వేగం తగ్గకుండా ఇష్టారాజ్యంగా వెలుతుండడంతో చిన్నారులు, విద్యార్థులు తీవ్ర భయాందోళన గురవుతున్నారు. ముఖ్యంగా ఈ వాహనాలు వెనుక దుమ్మదుళి అధికంగా రావడంతో కోటబొమ్మాళి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పలువురు గ్రామస్థులు వాపోతున్నారు. పోర్టు వాహనాలు అధిక స్పీడ్‌తో వెళ్ళటం వలన మెటల్, రాళ్ల దారిలో తుళ్లిపడుతుండడంతో వెనుక వచ్చిన ద్విచక్రవాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రాళ్ల ఎప్పుడు ఎవరిమీద పడుతాయేయని, ఈ భారీ వాహనాలు వల్ల రోడ్లు కూడా ధ్వంసం అయ్యాయని, దీనికి ఎవ్వరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఒక రాత్రి వేళ పెద్ద బండరాళ్లు కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డులో పడడం వల్ల తృటిలో ప్రమాదం తప్పింది. ఇదే పరిస్థితి పునరావృతం అయ్యే ప్రమాధం లేకపోలేదని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిత్యం జనవాహాలతో నిండి ఉన్న కోటబొమ్మాళి రహదారిలో కాకుడా వేరే మార్గంకు మళ్లించాలని ప్రజలు కోరుతున్నారు.

సామాజిక భవన నిర్మాణమే ప్రథమ కర్తవ్యం

- జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం సమావేశంలో వక్తల పిలుపు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల/శ్రీకాకుళం టౌన్ : ఎన్నో ఏళ్లుగా శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు జాతి ఎదురు చూస్తున్న తూర్పు కాపు భవన్ నిర్మాణం శరవేగంగా జరపటానికి పెద్దలు ఏకగ్రీవ నిర్ణయం

తీసుకున్నారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల గ్రామం లో కేశవరెడ్డి స్కూల్ దరి ఓ తోటలో జిల్లా తూర్పు కాపు ఆత్మీయ సమ్మేళన సదస్సు అత్యంత వైవోపేతంగా నిర్వహించారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నలుమూల నుండి సుమారు 5 వేల మంది తూర్పు కాపు జాతి ప్రజలు హాజరయ్యారు. రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ సమావేశంలో అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నేతలు పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కిమిడి కళా వెంకట్రావు హాజరై మాట్లాడుతూ... జాతి ఐక్యతకు ప్రతీ ఒక్కరూ నడుమ బిగించి ముందుకు వెళ్లాలని రాజకీయాలకు అతీతంగా కుల సంఘం ఉండాలని అన్నారు. తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనం ద్వారా సేకరించిన నిధులతో సామాజిక భవన్ త్వరగా నిర్మించాలని కోరారు. తమ వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. విజయనగరం తరహాలో శ్రీకాకుళం భవనానికి కావలసిన నిధులు సేకరణకు తాను ముందు ఉంటామని హామీ ఇచ్చారు. ఎచ్చెర్ల శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ.... రాజకీయాల్లో తూర్పు కాపు లకు తగిన ప్రాధాన్యత లేదని జాతి ఐక్యత కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా తూర్పు కాపులకు పుట్టినిల్లు అని శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో అన్ని వసతులతో కూడిన సామాజిక భవన్ నిర్మాణానికి అందరూ విరివిగా విరాళాలు అందించాలని కోరారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ గేదెల శ్రీను బాబు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో సుమారు 30 లక్షల మంది తూర్పు కాపు సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని శ్రీకాకుళం జిల్లా కాపులకు పుట్టినిల్లు అని ఇక్కడ నిర్మించనున్న భవనానికి ఒక కోటి 65 లక్షల రూపాయిలు విరాళం ఇస్తున్నానని హర్షధ్వానాలు మధ్య ప్రకటించారు. అడ్వాన్స్ గా 50 లక్షలు చెక్ అందజేశారు. తాను జన్మించిన సొంత జిల్లా లో సామాజిక భవన్ సర్వాంగ సుందరంగా నిర్మించాలని కమిటీ ప్రతినిధుల ను కోరారు. భవన్ నిర్మాణం ప్రారంభం అయిన వెంటనే మిగిలిన మొత్తాన్ని కమిటీ ప్రతినిధుల కు అందజేస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్. మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవి మాజీ ఎం ఎల్ ఏ మీసాల నీలకంతం నాయుడు టీడీపీ నేతలు

కలిసెట్టి అప్పల నాయుడు, మాజీ ఎం ఎల్ సి పేరుకట్ల విశ్వప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ డోల జగన్ మోహన్ రావు, పాతపట్నం తూర్పు కాపు నేతలు ఎస్. తేజేశ్వరారావు, తులసీ వరప్రసాద్, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పలువురు అధికారులు నేతలు, శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు ఇజ్జాడ శ్రీనివాస్, లంక గాంధీ, పిన్నింటి భాను, లంక శ్యామ్ సుందర్ డో ల బాలకృష్ణ, కెల్ల చిన్నీ వాళ్ళ శ్రీరాములు నాయుడు, తూర్పు కాపు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పి. తమ్మీ నాయుడు, అంకదాల తవిటన్న, డాక్టర్ ఎం. రామ జోగి నాయుడు, ఎల్ వి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీనియర్ కాపు నేతలకు సత్కరించారు. పలు రంగాల్లో ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన పలువురు టాలెంట్స్ కు అతిథుల చేతులమీదుగా సత్కరించారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-జలుమూరు: మండలానికి సంబంధించి రావిపాడు మరియు శ్రీముఖలింగం పరిధిలోని ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను ఆరోగ్య మిత్ర సింగూరు తిరుపతిరావు పంపిణీ చేశారు. స్థానిక సచివాలయ ఏఎన్ఎం గౌరీ మరియు వైద్య సిబ్బందికి కార్డులను అందజేశారు. జనవరి 2వ తేదీ నుండి జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమానికి సంబంధించి 672 వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కార్డులను ఇప్పటివరకు పంపిణీ చేశారని తెలిపారు.

క్రీడలతో సద్భావన...

విశాలాంధ్ర-ఆమదాలవలస : యువతలో ప్రతిభను వెలికితీయడానికి క్రీడలు దోహదపడతాయని వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మి నేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా ప్రారంభోత్సవ సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణం లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మారథాన్ పరుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో సద్భా వన కలుగుతుందని, తద్వారా యువ తలో స్ఫూర్తికి దోహద పడుతుంద న్నారు. క్రీడా స్ఫూర్తిని ఇనుమడింపజేసేందుకు ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. క్రీడలలో సత్తాచాటడం ద్వారా ఆమదాలవలస ప్రత్యేకతకు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిషనరు ఎం.రవిసుధాకర్, ఏఈ కె.అప్పలనాయుడు, ఎంపీడీఓ వాసుదేవరావు, డి.సి.సి.బి డైరెక్టర్ బి.నారాయణరావు, నాయకులు పి.శ్రీనివాసరావు, బి.రవి, డి.శ్యామలరావు, ఏ.ఉమామహేశ్వరరావు, ఎం.రమేష్, ఎస్.రామారావు, ఎం.విజయ్, జె.కె వెంకటేశ్వరరావు, తదితర మునిసిపల్, మండల, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మట్టి మనిషిని ఆదుకోండి...

- వంశధార బహుద లింక్ ప్రాజెక్ట్ ఎంతో అవసరం
- రైతన్నకు బాసటగా నిలిచే పార్టీకే మా మద్దతు
- వంశధార సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ ప్రధాన శివాజీ

విశాలాంధ్ర-కవిటి : వంశధార బహుద లింక్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి అన్నదాతకు ఆదుకునే పార్టీకి రైతు సంఘం తరపున పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతామని వంశధార సాధన కమిటీ కన్వీనర్ సోంపేట పట్టణ ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రధాన శివాజీ ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ మేరకు ఆదివారం కవిటి మండలములోని గొర్లెలపాడు గ్రామంలో జరిగిన రైతు సంఘం ప్రత్యేక సమావేశంలో డాక్టర్ ప్రధాన శివాజీ మాట్లాడుతూ వంశధార బహుదా లింక్ ప్రాజెక్ట్ ద్వారా ఐదు నియోజకవర్గాల పరిధిలో 16 మండలాల్లో 1.40 లక్షల ఎకరాల ఆయ కొట్టు స్థిర సాగు నీటి సౌకర్యం కలడమే కాకుండా 1.29 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు సౌకర్యం కలుగుతుందని ఈ ప్రాజెక్టు రైతన్నకు ఒక వరంగా భావిస్తున్నామని సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం, మందస, వజ్రపు కొత్తూరు, పలాస, టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, సంతబొమ్మాళి, జలుమూరు, సారవకోట, మెళియాపుట్టి, పాతపట్నం, హిరమండలం మండలాలకు చెందిన రైతాంగంకు బాసటగా నిలుస్తుందని డాక్టర్ ప్రధాన శివాజీ తెలియజేశారు. రైతుల జీవితాలు మెరుగుపడాలంటే ధాన్యవాదాలుగా అభివృద్ధి చెందాలంటే వంశధార బహుద లింక్ ప్రాజెక్టు ఒక్కటే మార్గమని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి కృషి యోజన కార్యక్రమంలో ముఖ్యంగా 16

మండలాలు అభివృద్ధి కోసం వంశధార, బహుద, మహేంద్ర తనయ లింక్ ప్రణాళిక ఎంతో ముఖ్యమని ప్రధానమంత్రి కృషి యోజన ప్రణాళిక రిపోర్టులో చూపించిన లెక్కల ప్రకారం ఇటువంటి సౌకర్యం కలిగించే ప్రాజెక్టు మీద చేసే ఖర్చుకు 3.8 రెట్లు హాయ్ కొట్టు ద్వారా ప్రజలకు లాభం కలుగుతుందని అటువంటి ప్రాజెక్టును ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడం ఎంతో అవసరమని తెలియజేశారు. వంశధార బహుద లింక్ ప్రాజెక్ట్ అమలు అయితే వంశధారలో ప్రతి ఏటా వచ్చే వరద నీరు క్రింది ప్రాంతాలలో 16 మండలాల్లో భూములకు తరలించే సౌకర్యం కలుగుతుందని అటువంటి మిగులు నీటి మీద రాష్ట్రానికి ఉన్న హక్కులు వంశీధర ట్రిబ్యునల్ గుర్తించి ప్రాజెక్ట్ అమలకు అనుమతులు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. సంబంధించిన ప్రాజెక్ట్ అమల్లో ఒక్కరోజు ఆలస్యమైన వ్యర్థ వరద నీరు సముద్రంలోకి పోవడం వలన అక్కడి ప్రజలకు రాష్ట్రానికి కలిగే నష్టం ఎంతైనా ఉదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని ఆ విషయాన్ని సుప్రీంకోర్టు వారికి స్పష్టంగా లేఖలో ప్రభుత్వ జనవనరులు శాఖ అధికారులు అప్పుడే వీటి ద్వారా సుప్రీంకోర్టు వారికి స్పష్టంగా లేఖలతో ప్రభుత్వ జనవణల శాఖ అధికారులు ఆవిడి ద్వారా తెలియజేసి కేసును ఆలస్యం చేయకుండా అనుమతులకు విజ్ఞప్తి చేయడం ఎంతో అవసరమన్నారు.వంశధార బహుద లింక్ ప్రాజెక్ట్ విషయంలో ఎప్పటికైనా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టడం కాకుండా సుప్రీంకోర్టు కేసు నిర్ణయం ఆలస్యం చేయకుండా తీర్పు వచ్చినట్లు తగిన చర్యలు తీసుకోవాలని రైతన్న ఆశలు త్వరలోనే ఫలించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రైతన్నకి మేలు చేసే ప్రభుత్వాలకి రైతు సంఘం పూర్తి స్థాయిలో మద్దతిస్తుందని రైతు సంఘ నాయకులు వివిధ వర్గాల ప్రజలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పెద్ద సంఖ్యలో రైతుసంగా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: యోగా శిక్షకుడు శ్రీకాంత్ మహంతి మరోసారి తన సత్తా చాటారు. రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించడంతో అతన్ని పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అభినందించారు. తన కార్యాలయంలో శ్రీకాంత్ మహంతిని ప్రశంశించి జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. 18-28 ఏళ్ళ బాలుర సాంప్రదాయ విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని బంగారు పతకాన్ని పొందారు. ఆర్టిస్టిక్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించారు. ఏప్రిల్‌లో జరగబోయే జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించడం పట్ల పలువురు హర్షాన్ని వ్యక్తం చేసారు.